'ఉద్దీపకం' ఆవిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్, పీవో

టేకులపల్లి, డిసెంబర్ 2: 'ఉద్దీపకం' పుస్తకాన్ని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ సోమవారం ఆవిష్కరించారు. మండలంలోని కోయగూడెంలో ఎమ్మెల్యే ఇంటి వద్ద ఈ కార్యక్రమం జరిగింది. కోయగూడెం ఆశ్రమ పాఠశాలను పీవో రాహుల్ సందర్శించారు.

పేదలందరికీ త్వరలో ఇందిరమ్మ ఇళ్లు

టేకులపల్లి, డిసెంబర్ 2: పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను త్వరలోనే మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చెప్పారు. మండలంలో బీటీ రోడ్లకు సోమవారం ఎమ్మెల్యే కోరం కనకయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ.. ఈ రోడ్లను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పది రోజుల్లో ప్రారంభమవుతుందన్నారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్ అండ్ బీ ఈఈ వెంటేశ్వర్లు, డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చదువుకుంటే ఏదైనా సాధించవచ్చు

మధ్యాహ్న భోజన తయారీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

దుమ్ముగూడెం, డిసెంబర్ 2: చదువు ఉంటే ఏదైనా సాధించవచ్చని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని నర్సాపురంలో సూది రెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజాపాలన విజయోత్సవం ఆయన మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటపాటలూ ముఖ్యమని అన్నారు. పాఠశాలలో ఐటీసీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మంచినీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. అనంతరం భోజనశాలను సందర్శించి మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అశోక్‌కుమార్, బెక్కంటి శ్రీనివాసరావు, అన్నెం సత్యాలు, రత్న కుమారి, జయప్రకాష్, బాలకృష్ణ, సునీల్‌బాబు, వెంకట్, మల్లి కృష్ణ, భోగాల శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరేణి జీఎంకు సన్మానం

జీఎంను సన్మానిస్తున్న దిండిగాల, రంగనాథ్

ఇల్లెందు, డిసెంబర్ 2: ఇల్లెందు సింగరేణి ఏరియా నూతన జనరల్ మేనేజర్(జీఎం) ఈసం కృష్ణయ్యను సోమవారం ఆయన కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుడు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో టీబీజీకేఎస్ నాయకులు సన్మానించారు. సిలివేరి సత్యనారాయణ, జెకె.శ్రీను, నబి, నారపాక వసంతరావు, ఎస్‌కె.గాజి, రంగనాథ్, జాఫర్ హుస్సేన్ పాల్గొన్నారు.

టేకులపల్లి, డిసెంబర్ 2: సింగరేణి ఇల్లెందు ఏరియా నూతన జీఎం ఈసం కృష్ణయ్యను బీఆర్ఎస్ నాయకుడు లక్కినేని సురేందర్ రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, మాలోత్ సురేందర్ నాయక్, మల్లయ్య, వెకటేశ్వరరావు, బానోత్ అశోక్ పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు హాస్యాస్పదం

బూర్గంపహాడ్, డిసెంబర్ 2: గురుకులాల మాజీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అవగాహన రాహిత్యంతో రాజకీయ ప్రయోజనాల కోసం నిందారోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ఎస్ నాయకుడు కేవీరమణ సోమవారం ఒక ప్రకటనలోఆరోపించారు. పినపాక నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు తాండవిస్తుంటే వాటిని వదిలేసి అవగాహన లేమితో ప్రవీణ్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. వీరంతా బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పదకొండు నెలల పాలనలో గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు ఈ ఏడాది 48 మంది విద్యార్థులు పుడ్‌పాయిజన్, వివిధ అనారోగ్య సమస్యలతో మృతిచెందారని, ప్రభుత్వం దీనిని కప్పిపుచ్చుకునేందుకు ఆర్ఎస్ ప్రవీణ్‌పై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

దుమ్ముగూడెం, డిసెంబర్ 2: మండలంలోని గంగోలు చెరువుకట్ట పిచ్చిమొక్కలతో నిండి ఉండటంతో సోమవారం వాకింగ్‌కు వచ్చిన తహసీల్దార్ అశోక్‌కుమార్ పంచాయతీ సిబ్బంది సహకారంతో చెరువుకట్టను చదును చేసి కట్టకు ఇరువైపులా పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సీఐ అశోక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ ప్రముఖ ప్రసిద్ధిగాంచి కంపెనీలో Team Leaders గా కొత్తగూడెం పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు M/F కావలెను., Qly. 10th, ఆపైన, Age : 25సం॥పైన, సంప్ర ॥ 9393055164
KMM
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరాలు సేకరించగలరు. పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 2: పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించాలన్న డిమాండుతో సీఐటీయూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ ఎదుట ఉద్యోగినులు సోమవారం ధర్నా చేశారు. కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం ఇచ్చారు. ధర్నా ప్రదేశంలో శ్రామిక మహిళ నాయకురాలు పద్మ అధ్యక్షతన జరిగిన సభలో నాయకుడు ఏజే రమేష్ మాట్లాడుతూ... పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు దొడ్డా రవికుమార్, అర్జున్, భూక్యా రమేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

వెదురు సాగుకు ప్రభుత్వ రాయితీలు

అశ్వారావుపేట: వెదురు మొక్కలను పరిశీలిస్తున్న మహారాష్ట్ర శాస్త్రవేత్తల బృందం, చండ్రుగొండ: వెదురు ఉత్పత్తులను పరిశీలిస్తున్న సైంటిస్టుల బృందం

అశ్వారావుపేట, డిసెంబర్ 2: వెదురు సాగుకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీలు ఇస్తున్నదని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి జంగా కిషోర్ చెప్పారు. స్థానిక కొబ్బరి ఉత్పత్తి నర్సరీని మహారాష్ట్రకు చెందిన అమృత బ్లేస్సీ క్యామ్ ఫార్మ్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీకాంత్ గునగ, జూనియర్ శాస్త్రవేత్త రాహుల్ కుమార్, టెక్నికల్ ఎగ్జిక్యూటివ్‌లు సిద్ది పెడ్నాకర్, అమృత బెలుసు తదితరులు సోమవారం పరిశీలించారు. వెదురు సాగుతో లాభాలు, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ రాయితీలు తదితర అంశాలను వారికి జంగా కిషోర్ వివరించారు. వెదురు మొక్కలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. సాగుదారులకు మూడేళ్ళ పాటు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని తెలిపారు. టమాట, తీగజాతి కూరగాయల సాగుకు వెదురు కర్రలు చాలా అవసరమవుతాయని చెప్పారు.

చండ్రుగొండలో..

చండ్రుగొండ, డిసెంబర్ 2: మండలంలోని బెండాలపాడు గ్రామంలోని వెదురు క్లస్టర్‌ను మహారాష్ట్ర బృందం సోమవారం పరిశీలించింది. స్థానికంగా దొరుకుతున్న వెదురు ఉత్పత్తులు, వాటి ఉపయోగాలను ఆదివాసీల నుంచి తెలుసుకున్నారు. బాంబూ ఇండస్ట్రీ ఫౌండేషన్ బాధ్యులు డాక్టర్ శ్రీకాంత్, వాసుదేవ్ బృందం, ఎంపీడీవో అశోక్, దిశా కమిటీ సభ్యుడు బొర్రా సురేష్, బాంబూ క్లస్టర్ చైర్మన్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

'స్కాలర్ ఆఫ్ వరల్డ్ రికార్డు'లో బ్రిలియంట్ విద్యార్థులకు చోటు

విద్యార్థులతో బ్రిలియంట్ అధినేత బీఎన్ఆర్

బూర్గంపహాడ్, డిసెంబర్ 2: వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ ఆర్గనైజేషన్ దేశవ్యాప్తంగా ఎన్విరాన్‌మెంట్‌పై నిర్వహించిన సర్వేలో దేశవ్యాప్తంగా 1000 మంది విద్యార్థులను, పలు సంస్థలను ఎంపిక చేసింది. అందులో జిల్లా నుంచి స్కాలర్ ఆఫ్ వరల్డ్స్ రికార్డులో సారపాకకు చెందిన బ్రిలియంట్ విద్యాసంస్థ విద్యార్థులు ఎంపికైనట్లు విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ సోమవారం తెలిపారు. డాక్టర్ అమృతరావు ఎడ్యుకేషన్ సొసైటీ, మెంటరాక్స్ ఎవర్‌గ్రీన్ ఒలిప్స్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం వరల్డ్ ఆర్గనైజేషన్ నిర్వహించిన వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ అవగాహన సదస్సులో విద్యార్థులకు హోవర్ టేక్ ఫౌండర్, సీఈవో మునీష్‌జిందాల్ చేతులమీదుగా బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్, విద్యార్థులు టి.రాజ్‌దీప్‌రెడ్డి, ఎం.చరణ్‌తేజ, శాలిని, జ్యోతిర్మయి, శ్రావ్యలతో ఈ అవార్డులు అందుకున్నారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి

ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తున్న ఆదివాసీలు

భద్రాచలం, డిసెంబర్ 2: 40 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్నా అటవీహక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కుపత్రాలు ఇవ్వడంలేదని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో చర్ల మండలం కలివేరు పంచాయతీ పరిధిలో రజబ్ అలీ కాలనీకి చెందిన ఆదివాసీలు సోమవారం ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రం ఏపీవో డేవిడ్‌రాజ్‌కు అందజేశారు. సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ఆళ్లపల్లి మండలం పెద్ద వెంకటాపురం గ్రామానికి చెందిన వలస ఆదివాసీలకు పట్టాలు ఇవ్వాలని కోరాగా స్పందించిన ఏపీవో డేవిడ్‌రాజ్ ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తీసుకెళ్లి పోడు పట్టాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుంజా శ్రీను, పోడు సాగుదారులు మడకం సీతయ్య, మడకం నగేశ్, యాసం చిన్నబి, నూపా మల్లయ్య, ఇరపా ముత్తయ్య, కారం సింగమ్మ, మడకం ఉంగమ్మ, సున్నం సమ్మక్క, కణితి జోగయ్య, మడకం వీరయ్య, బీరప్ప, గుట్టయ్య, గీత, ముక్కోటి సురేశ్, మడివి అనిల్ పాల్గొన్నారు.

రూ.20వేలకు పామాయిల్ ధర

మాట్లాడుతున్న ఆలపాటి రామచంద్రప్రసాద్

దమ్మపేట, డిసెంబర్ 2: పామాయిల్ గెలల టన్ను ధర రూ.20వేలకు పైగా వచ్చిందని, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పామాయిల్ రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని నాచారం సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు నివాసంలో సోమవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. చమురు దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం సుంకం పెంచడంతో పాటు ఆయిల్ రికవరీ డేట్ కూడా పెరగడంతో గెలల ధర రూ.20వేలు దాటిందని వివరించారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

ములకలపల్లి, డిసెంబర్ 2: మండలంలోని కుమ్రం భీమ్ నగర్ గిరిజన గ్రామంలోని ఆదివాసీలకు దుప్పట్లను హ్యాపీ టు హెల్ప్ యూ ఫౌండేషన్ సోమవారం పంపిణీ చేసింది. అమృత హాస్పిటల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ జయ, ఫౌండేషన్ సభ్యులు వినయ్, రవితేజ, దిలీప్, కీర్తన్, లెంటేల్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా గోవర్ధన్

పినపాక, డిసెంబర్ 2: మండలంలోని ఈ బయ్యారం క్రాస్‌రోడ్డు వద్ద జరిగిన సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శిగా జానంపేటకు చెందిన దుబ్బా గోవర్ధన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గోవర్ధన్‌తో పాటు కార్యదర్శి వర్గ సభ్యులుగా మడవి రమేశ్, దడిగల వెంకన్న, కల్తి వెంకటేశ్వర్లు తదితరులను ఎన్నుకున్నారు.

దివ్యాంగులకు చేయూత.. సామాజిక బాధ్యత

దివ్యాంగ క్రీడాకారులతో సేవా సమితి సభ్యులు

మణుగూరు టౌన్, డిసెంబర్ 2: దివ్యాంగులకు చేయూత.. మన సామాజిక బాధ్యత అని మణుగూరు ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రాంచందర్ అన్నారు. స్థానిక పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం ఆవరణలో సోమవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగవైకల్యంతో పుట్టిన దివ్యాంగులు ఆత్మ విశ్వాసంతో అంగవైకల్యాన్ని జయిస్తూ వివిధ రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని, అలాంటి వారికి చేయూత అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో సత్యసాయి దివ్యాంగుల పాఠశాల, సింగరేణి పాఠశాల బాంబే కాలనీ ఎక్సలెంట్ స్కూల్, రాధిక కాన్సెప్ట్ స్కూల్ దివ్యాంగ పిల్లలు క్రీడల్లో పాల్గొన్నారు.

ఓపీఎస్ కొనసాగించాలి

దమ్మపేట, డిసెంబర్ 2: పాత పెన్షన్ విధానం(ఓపీఎస్) కొనసాగించాలని, ఈ-కుబేర్ పెండింగ్ బిల్లులను చెల్లించిన తర్వాత దీనిని రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ మండల మహాసభ సోమవారం ఆర్.రమేష్ కుమార్ అధ్యక్షతన వినాయక కల్యాణ మండపంలో జరిగింది. ముఖ్య అతిథి రాజు మాట్లాడుతూ.. కరువు భత్యం బకాయిలు చెల్లించాలని, 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్‌సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 8న జరిగే జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఆడిట్ కమిటీ సభ్యుడు రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, జిల్లా రిటైర్డ్ సంఘం బాధ్యుడు కల్యాణం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

దుమ్ముగూడెం, డిసెంబర్ 2: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.కృష్ణవేణి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో భద్రాచలం అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, వాటిని ఎలా నివారించాలో విద్యార్థులకు వివరించారు. ఫైర్‌మెన్ ఎల్ శివాజీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుశిక్ష

అశ్వాపురం, డిసెంబర్ 2: వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని అశ్వాపురం ఎస్సై రవూఫ్ హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీసుస్టేషన్ సమీపంలో వాహనాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. వాహనదారులు ధృవీకరణ పత్రాలు, లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని గుర్తుచేశారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయని తెలిపారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌టీయూ జిల్లా కమిటీ ఎన్నిక

మంగీలాల్

లాల్ అహ్మద్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 2: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కమిటీని కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో సోమవారం జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశం ఎన్నుకుంది. అధ్యక్షుడిగా మంగీలాల్, ప్రధాన కార్యదర్శిగా లాల్ అహ్మద్, కార్యవర్గ సభ్యులుగా చందర్, సుధాకర్, ఎం.జ్యోతి రాణి, మోహన్, భోజ్యాలాల్ తదితరులు ఎన్నికయ్యారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, డిసెంబర్ 2: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామి వారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

భక్తులతో పోటెత్తిన భద్రాద్రి

దర్శనం కోసం క్యూలైన్‌లో భక్తులు

భద్రాచలం, డిసెంబర్ 2: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి రోజు కావడంతో సోమవారం భక్తులు రామయ్య దర్శనం కోసం బారులు తీరారు. భక్తులతో భద్రగిరి కిటకిటలాడింది. స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్నారు. భక్తులు అధికంగా రావడంతో ఆలయ ప్రాంగణంతో పాటు ఎటుచూసినా భక్తులు కనిపించారు.

భద్రాద్రి రామయ్యకు ముత్యాలహారం బహూకరణ

ఆలయ అధికారులకు ముత్యాల హారం అందజేస్తున్న భక్తుడు దీపక్

భద్రాచలం, డిసెంబర్ 2: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో స్వామివారికి హైదరాబాద్ సరూర్‌నగర్‌కు చెందిన దీపక్ రూ.4లక్షల విలువైన ముత్యాలు పొదిగిన హారాన్ని సోమవారం అర్చకులు, ఉద్యోగులకు అందజేశారు. అనంతరం దీపక్, కుటుంబ సభ్యులు ఆలయంలో పూజలు నిర్వహించగా అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆర్చరీలో మనోళ్లకు పతకాలు

మెడల్స్‌తో క్రీడాకారులు

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 2: ఈ నెల 1న హైదరాబాద్‌లోని కొల్లూరు ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన ఆర్చరీ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో జిల్లాకు చెందని క్రీడాకారుడు వేముల శివసాయి ప్రథమ స్థానం సాధించారు. ఇండియన్ రౌండ్‌లో రెండవ, నాల్గవ స్థానంలో నిలిచి జాతీయ జట్టుకు ఎంపికయ్యారు. జిల్లాకు చెందిన లక్ష్మణ్- రెండవ స్థానం, చరణ్- నాలుగో స్థానం సాధించారు. వీరిని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్షుడు సాదుల సారంగపాణి, కార్యదర్శి పుట్టా శంకరయ్య, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి కిష్టఫర్ బాబు అభినందించారు.

జిల్లా అథ్లెట్లకు పతకాలు

క్రీడాకారులను అభినందిస్తున్న పరంధామరెడ్డి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 2: తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం మంచిర్యాలలో ముగిశాయి. జిల్లా అథ్లెట్లు రెండు బంగారు, మూడు రజత, మూడు కాంస్య పతకాలు సాధించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహిధర్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. విజేతలను జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి అభినందించారు.

'శ్రీచైతన్య' విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థులు

పాల్వంచ, నవంబర్ 2: రెండవ నేషనల్ లెవల్ ఓపెన్ కరాటే అండ్ కుంగ్ ఫూ చాంపియన్‌షిప్‌లో స్థానిక కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు అఖిల్, శశిఖ్ సాయి, కేతన, అద్రిత, హస్విత, ఆన్యశ్రీ, గుల్షన్ పాషా, ఈక్షిత్, నవనీత్, పూజితాసాయి, కార్తికేయ, నిత్యేష్, సిద్దాంత్, జ్ఞానేశ్వరి పాల్గొన్నారు. ఐదు బంగారు పతకాలు, ఆరు వెండి పతకాలు, మూడు కాంస్య పతకాలు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ రమ్య, డీన్ మధు, సీ ఇన్‌చార్జ్ నాగబాబు, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు.

పోక్సో కేసు నమోదు

అశ్వారావుపేట, డిసెంబర్ 2: ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారిపై లైంగిక దాడికి యత్నించిన వ్యక్తిపై పోలీసులు సోమవారం పోక్సో కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలు.. మండలంలోని ఓ గ్రామంలో మూడున్న రేళ్ల చిన్నారి తన ఇంటి ముందు ఆడుకుంటున్నది. అదే గ్రామానికి చెందిన చిన్న అనే వ్యక్తి, ఆ చిన్నారిని ఆదివారం కిరాణా దుకాణానికి తీసుకెళ్లి కూల్ డ్రింక్ ఇప్పించాడు. అక్కడి నుంచి ఎవ్వరూ లేని ఇంటిలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించాడు. దీనిని గమనించిన వ్యక్తి, గట్టిగా మందలించడంతో పారిపోయాడు. ఆ చిన్నారి తండ్రి ఫిర్యాదుతో చిన్నాపై సోమవారం పోక్సో కేసును ఎస్సై యయాతి రాజు నమోదు చేశారు. చిన్నారిని వైద్య పరీక్షల కోసం కొత్తగూడెం ఆసుపత్రికి తరలించారు.

ఇసుక నిల్వలు సీజ్

బూర్గంపహాడ్, డిసెంబర్ 2: ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక వ్యాపారులు స్టాక్ పాయింట్లలో నిల్వ చేసిన ఇసుక నిల్వలను రెవెన్యూ అధికారులు సోమవారం సీజ్ చేశారు. సారపాకలోని ఐటీసీ గెస్ట్‌హౌస్ సమీపంలో లారీ యార్డులో 12 లారీల ఇసుక నిల్వలను గుర్తించి తహసీల్దార్ ముజాహిద్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ రాంనరేశ్, ఆర్ఐ ముత్తయ్య, సిబ్బంది ఇసుక నిల్వల చుట్టూ ముగ్గుపోసి సీజ్ చేశారు. ఈ ఇసుక ఎవరిదనేది ఇంకా తెలియరాలేదని తెలిపారు.

మంత్రి పరామర్శ

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 2: మాజీ ఎమ్మెల్యే ఊకే అబ్బయ్య ఇటీవల మృతిచెందారు. మండలంలోని హన్మంతులపాడు గ్రామంలోగల అప్పయ్య ఇంట్లో ఆయన కుటుంబీకులను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

వెంకటేశ్వరరావు మృతికి నివాళి

భద్రాచలం, డిసెంబర్ 2: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన తూము వెంకటేశ్వరరావు అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి వెంకటేశ్వరరావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు.

గెలల ధర భారీగా పెంపు

అశ్వారావుపేట, డిసెంబర్ 2: పామాయిల్ గెలల ధర నవంబర్ నెలకు భారీగా పెరిగింది. టన్ను ఆయిల్ ఫామ్ గెలల ధర అక్టోబర్‌లో రూ.19,140 ఉంది. ఇది నవంబర్ నెలకు రూ.20,413కు పెరిగింది. ఈ నూతన ధరను ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ టి సుధాకర్‌రెడ్డి సోమవారం ప్రకటించారు. నవంబర్‌లో ఫ్యాక్టరీకి తరలించిన గెలలకు మాత్రమే పెరిగిన ధర వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఆశ వర్కర్ల ధర్నా

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 2: తమకు ఇన్సెంటివ్ బకాయి బిల్లులను చెల్లించాలన్న డిమాండుతో ఆశ వర్కర్లు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రొంపేడు పీహెచ్‌సీ వద ధర్నా నిర్వహించారు. డాక్టర